బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి



నాచారంలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ శాంతిసాయిజెన్‌శేఖర్



ప్రచారంలో ఎమ్మెల్యే బీఎల్‌ఆర్, అభ్యర్థి ఆర్‌ఎల్‌ఆర్

మల్లాపూర్: మాజీ సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్‌ఎస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని కార్పొరేటర్ శాంతిసాయిజెన్‌శేఖర్ అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ గురువారం కార్పొరేటర్ శాంతిసాయిజెన్‌శేఖర్ నాచారం డివిజన్‌లోని పలు కాలనీలో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. కార్యక్రమంలో స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ విజయం ఖాయం

రామంతాపూర్: డివిజన్ పరిధిలోని నెహ్రూనగర్, ఇందిరానగర్‌లో నేతాజీనగర్ తదితర ప్రాంతాల్లో గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డితో కలిసి ఇంటింటా తిరుగుతూ బీఆర్‌ఎస్‌కే ఓటు వేయాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో విజయం ఖాయమని అన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న నాగేశ్వర్‌రావుతో పాటు బాబు యాదవ్, శ్రీకాంత్‌గౌడ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురంలో బీఆర్‌ఎస్ ప్రచారం

అల్వాల్: మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్‌ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని గెలిపించాలని వెంకటాపురంలో కార్పొరేటర్ సబితాఅనిల్‌కిషోర్ గురువారం ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి రాగిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో అనిల్‌కిషోర్‌గౌడ్, చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



వెంకటాపురంలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ సబితాఅనిల్‌కిషోర్

ఉప్పల్ స్టేడియం వద్ద ఉద్రిక్తత



ఉప్పల్ స్టేడియం వద్ద ఆందోళన చేస్తున్న యూత్ కాంగ్రెస్ నేతలు

ఉప్పల్: ఉప్పల్‌లో జరుగుతున్న ఐపీఎల్ మ్యాచ్‌ల టికెట్లను హెచ్‌సీఏ బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తోందని ఆరోపిస్తూ శాట్ చైర్మన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనారెడ్డి ఆధ్వర్యంలో గురువారం స్టేడియం ఎదుట ఆందోళనకు దిగారు. హెచ్‌సీఏకు వ్యతిరేక నినాదాలు చేస్తూ స్టేడియం గేటు వద్ద ఆందోళన చేశారు. దీంతో పోలీసులు రంగ ప్రవేశం చేయడం, ఆందోళనకారులను అడ్డుకోవడంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. వారిని పోలీసులు ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్‌సీఏ అధ్యక్షుడిగా ఉన్న జగన్‌మోహన్ రావు అక్షర స్కూల్ యాజమాన్యంతో టికెట్లను హోల్‌సేల్‌గా బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నాడని ఆరోపించారు. మాజీ మంత్రి హరీష్ రావు కనుసన్నల్లో పనిచేస్తున్న జగన్ మోహన్ రావు కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొచ్చే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు.

బీజేపీలో జోరుగా చేరికలు



రామంతాపూర్: ఉప్పల్ నియోజకవర్గం సీనియర్ బీఆర్‌ఎస్ నేత, ప్రభుత్వ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సాగర్ రవీందర్ తన అనుచరులు 100 మందితో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా ప్రభాకర్ ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు బాలచందర్, వెంకట్రావ్, బుర్ర రాజేశ్వర్, జగన్ యాదవ్, ఆనంద్, రేవు నరసింహ, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలి



బీఎల్‌వోలకు అవగాహన కల్పిస్తున్న ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి

జవహర్‌నగర్: ప్రతి ఒక్కరూ ఓటును వినియోగించుకోవాలని కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్‌రెడ్డి అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ తహసీల్దార్ మీటింగ్ హాల్‌లో కీసర ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం బీఎల్‌వోలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో ఓటు విలువైందన్నారు. ప్రజలకు ఓటుపై అవగాహన కల్పిస్తూ ఓటింగ్ శాతం పెరిగేలా కృషి చేయాలని ఆయన సూచించారు. బీఎల్‌వోలు ఇంటింటికీ తిరుగుతూ ఓటర్ స్లిప్పులు పంపిణీ చేయాలని, పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ తాజ్‌మోహన్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్‌రెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శ్రీలక్ష్మీ, బీఎల్‌వోలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు



రామంతాపూర్: నెహ్రూనగర్‌లోని బద్ది పోచమ్మ దుర్గామాత దేవాలయ ఆవరణలో శివ పంచాయతన శివుడు, గణేషుడు, పార్వతి అగ్ని దేవుడు, సూర్య భగవానుడు, విష్ణు దేవుడు, పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు సాయి కిరణ్, ఆచార్యులు, ఆలయ కమిటీ ప్రతినిధులు ఉన్నారు.

రోడ్డును ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



శామీర్‌పేట్: వ్యవసాయ పొలాల్లోకి రైతులను వెళ్లనీయకుండా రోడ్డుకు అడ్డుగా ప్రహరీ నిర్మించి వెంచర్‌లోని సీసీ రోడ్డును ధ్వంసం చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు మహిపాల్‌రెడ్డి, సంతోశ్‌రెడ్డి స్థానిక పీఎస్‌లో గురువారం ఫిర్యాదు చేశారు. మూడుచింతలపల్లి మండలం జగన్‌గూడలో వారు విలేకరులతో మాట్లాడుతూ సంపన్‌బోల్ గ్రామం సర్వే నంబర్ 4లో 2005లో కేటీఆర్ పేరుతో వెంచర్ ఏర్పాటు చేశారని, వెంచర్ రోడ్డుకు మేము 200 గజాల స్థలం కొనుగోలు చేసి పక్కన భూముల్లోకి రాకపోకలు సాగిస్తున్నామన్నారు. అందులో కొన్ని ప్లాట్లు కొనుగోలు చేసిన శ్రీవాణి పంట పొలాలకు రైతులను వెళ్లనీయకుండా రోడ్డును ధ్వంసం చేసి ప్రహరీ నిర్మించిందని ఆరోపించారు. అధికారులు, పోలీసులు స్పందించి రోడ్డు కబ్జా యత్నాన్ని అడ్డుకొని రైతులకు న్యాయం చేయాలని కోరారు.

ఆస్తి పన్ను చెల్లించిన ఎన్‌ఎఫ్‌సీ



కాప్రా సర్కిల్ కార్యాలయంలో ఆస్తిపన్ను చెక్కును అందజేస్తున్న ఎన్‌ఎఫ్‌సీ సిబ్బంది

కాప్రా: న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్(ఎన్‌ఎఫ్‌సీ) అధికారులు గురువారం ఆస్తిపన్ను చెల్లించారు. రూ.2,11,22,739 చెక్కును కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ముకుంద్‌రెడ్డికి అందజేశారు. కార్యక్రమంలో ఏఎంసీ ఆనంద్, షహానావాజ్, వార్డ్ ఆఫీసర్ రాజు, బిల్ కలెక్టర్ ముఖేష్ పాల్గొన్నారు.

మలేరియా రహిత సమాజం కోసం కృషి



కాప్రా సర్కిల్ నుంచి అవగాహన ర్యాలీ



అల్వాల్‌లో మలేరియా దినోత్సవ అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న డీసీ శ్రీనివాస్‌రెడ్డి

కాప్రా: మలేరియా రహిత సమాజం కృషి చేస్తున్నామని, అది ప్రజల భాగస్వామ్యంతో సాధ్యమని హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ రీజినల్ డైరెక్టర్ అనురాధ తెలిపారు. ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా గురువారం కాప్రా సర్కిల్ కార్యాలయంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి సర్కిల్ కార్యాలయం నుంచి ఈసీఐఎల్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మలేరియాను నిర్మూలించడానికి వివిధ కార్యక్రమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అవసరమైన చర్యలను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. వారంలో ఒక రోజు ఫ్రైడే.. డ్రైడే అనే కార్యక్రమం నిర్వహిస్తూ దోమలు వృద్ధి చెందకుండా చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ముకుంద్‌రెడ్డి, ఏఎంహెచ్‌ఓ వెంకటరమణ, సూపర్‌వైజర్లు పరమేష్, నరేందర్‌రెడ్డి, కనకరాజు, నరసింహగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దోమల నియంత్రణకు చర్యలు చేపట్టాలి

అల్వాల్: దోమల నియంత్రణకు చర్యలు చేపట్టాలని జీహెచ్‌ఎంసీ అల్వాల్ సర్కిల్ డీసీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ప్రపంచ మలేరియా డేను పురస్కరించుకొని గురువారం అల్వాల్ సర్కిల్ కార్యాలయం నుంచి చేపట్టిన అవగాహన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నీరు నిల్వకుండా చూసుకోవాలని, దోమల నియంత్రణ మందులు, దోమ తెరలు వాడుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ నర్సింహారెడ్డి, సూపరింటెండెంట్ స్వామి, ఎంటమాలజిస్ట్ వేణు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నేడు మరకత శ్రీలక్ష్మీ గణపతి ఆలయ బ్రహ్మోత్సవాలు

అల్వాల్: కన్నాజిగూడలోని మరకత శ్రీలక్ష్మీ గణపతి దేవాలయం అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారం నుంచి జరుగుతాయని ఆలయ నిర్వాహకులు, వ్యవస్థాపకులు మోత్కురు సత్యనారాయణ శాస్త్రి తెలిపారు. శుక్రవారం ఉదయం సుప్రభాత సేవ, విశేష అభిషేకం, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ఠాపన, ప్రత్యేక హోమాలు ఉంటాయని తెలిపారు.

ఎఫ్‌టీఎల్ పరిధిలో వేసిన బోరును తొలగించాలని వినతి

బోడుప్పల్: సుద్ధకుంట ఎఫ్‌టీఎల్ పరిధిలో ఉన్న భూమిలో వేసిన బోరును తొలగించాలని కోరుతూ న్యూసాయి మారుతీనగర్ అసోసియేషన్ అధ్యక్షులు పి.నర్సింగ్‌రావు, ప్రధాన కార్యదర్శి రవీందర్‌రెడ్డి గురువారం మేడిపల్లి తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఎఫ్‌టీఎల్ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా వేశారని, వెంటనే రెవెన్యూ అధికారులు చొరవ తీసుకుని సదరు బోరు వేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరారు. లేని పక్షంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.

పబ్లిసిటీ సెల్ కన్వీనర్‌గా ధన్‌రాజ్



మల్కాజిగిరి: బీజేపీ మల్కాజిగిరి అసెంబ్లీ పబ్లిసిటీ సెల్ కన్వీనర్‌గా పార్టీ సీనియర్ నాయకుడు ధన్‌రాజ్ నియమితులయ్యారు. మాజీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు ధన్‌రాజ్‌కు నియామకపత్రాన్ని అందజేశారు. ధన్‌రాజ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో ఈటల రాజేందర్ గెలుపునకు తనవంతు కృషి చేస్తానని, మోదీ ప్రభుత్వ విధానాలు, పథకాలతో పాటు ఎన్నికల మ్యానిఫెస్టో ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు.

అభినందనలు



రామంతాపూర్: రాష్ట్ర మున్నూరు కాపు సంఘం మహిళా అధ్యక్షురాలు బండి పద్మను బీజేపీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలిగా నియమించినందుకు గురువారం రామంతాపూర్ మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ముత్తినేని జగదీష్, ప్రధాన కార్యదర్శి గాతె సత్యనారాయణ, సలహాదారు ప్రసాద్, కొట్టాల సత్యనారాయణ, అమిరిశెట్టి రవి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యమే ప్రభుత్వ లక్ష్యం

టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్



ఎల్‌వోసీని అందజేస్తున్న వజ్రేష్ యాదవ్

మేడిపల్లి: పేదలకు ఉచితంగా మెరుగైన వైద్యం అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పర్వతాపూర్ ప్రాంతానికి చెందిన కె.యాదమ్మ కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ.. ఇటీవల ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేరింది. గుండె ఆపరేషన్ అవసరమని వైద్యులు తెలిపారు. అయితే వైద్యం ఖర్చులు భరించే స్తోమత లేకపోవడంతో ఆమె కుటుంబసభ్యులు కాంగ్రెస్‌కు చెందిన స్థానిక నాయకుడు శ్రీనివాస్‌గౌడ్‌ను ఆశ్రయించారు. అతడు ఈ విషయాన్ని వజ్రేష్‌యాదవ్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన చొరవతో సీఎం కార్యాలయం రూ.3 లక్షలకు ఎల్‌వోసీ ఇచ్చింది. ఈ మేరకు ఎల్‌వోసీని జయమ్మ కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. నాయకులు దర్గ దయాకర్‌రెడ్డి, దేశగోని శ్రీనివాస్‌గౌడ్, పాశం రాజుయాదవ్, దుబ్బాక జైహింద్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

వైభవంగా శోభాయాత్ర



మల్కాజిగిరి: మల్కాజిగిరి ఎస్పీనగర్‌లోని షిరిడీ సాయిబాబా మందిరం ఆవరణలో ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు కుర్తాళం సిద్ధేశ్వరీ పీఠ ఆస్థాన పండితులు మాచవోలు రమేష్‌శర్మ ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయి. పూజా కార్యక్రమాల్లో పీఠం ధర్మాధికారి శివకోటేశ్వరరాజు, కార్యదర్శి మునిపల్లె శ్రీనివాస్, మందిర నిర్వాహకులు రామక్రిష్ణ, లక్ష్మణ్‌రావు, రాములు, శ్రీకాంత్ భక్తులు పాల్గొన్నారు.

త్వరలోనే అందరికీ ఓటర్ స్లిప్పుల పంపిణీ

కీసర: నాగారం మున్సిపాలిటీ పరిధిలో ఓటర్లకు ఎలక్షన్ కమిషన్ నుంచి వచ్చిన ఓటర్ స్లిప్పులను పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నాగారం మున్సిపల్ కమిషనర్ రాజేంద్రకుమార్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఈ మేరకు బీఎల్‌ఓలతో నిర్వహించిన సమావేశంలో గురువారం ఆయన మాట్లాడుతూ ప్రతి ఓటరుకు స్లిప్పులను అందజేయాల్సిన బాధ్యత బీఎల్‌ఓలపై ఉందన్నారు. మున్సిపల్ పరిధిలో సుమారు 45 వేల వరకు ఓటర్లు ఉన్నారని, త్వరలోనే అందరికీ ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయనున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో మేనేజర్ చంద్రశేఖర్, 43 మంది బీఎల్‌ఓలు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రాంరెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేదింటి పెళ్లిళ్లకు పుస్తె మెట్టెల అందజేత

మేడ్చల్: మండలంలోని గౌడవెల్లి గ్రామంలో మూడు పేదిళ్లలో జరుగుతున్న వివాహాలకు మాజీ ఎంపీపీ పద్మజగన్‌రెడ్డి వధువులకు పుస్తె, మెట్టెలు అందజేశారు. గ్రామానికి చెందిన నూతన వధువులు శ్రీలత, మల్లిక, ఆర్టీసింగ్‌లకు గ్రామంలో పెళ్లి జరుగుతుండటంతో వారు పుస్తె, మెట్టెలు, నూతన వస్త్రాలు అందజేశారు.

కాప్రాలో కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం



కాప్రా గాంధీనగర్‌లో కాంగ్రెస్ నేతల ఎన్నికల ప్రచారం

కాప్రా: మల్కాజ్‌గిరి లోక్‌సభ అభ్యర్థి సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించాలని కాప్రా డివిజన్ గాంధీనగర్‌లో కాంగ్రెస్ నేతలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సునీత మహేందర్‌రెడ్డి కూతురు మనీషారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, లోక్‌సభ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కార్పొరేటర్ స్వర్ణరాజ్, కాంగ్రెస్ నేతలు సీతారాంరెడ్డి, స్థానిక నేతలు శివమరామకృష్ణ, సత్యనారాయణ, కురునెల్లి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

మచ్చబొల్లారంలో కాంగ్రెస్ ప్రచారం



మచ్చబొల్లారంలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్, కాంగ్రెస్ నాయకులు

అల్వాల్: మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. హస్తం గుర్తుకు ఓటు వేసి సునీత మహేందర్‌రెడ్డి గెలిపించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సురేందర్‌రెడ్డి, శ్రీశైలం, యాదగిరి, చంద్రశేఖర్, లడ్డూ, శ్రీనివాస్‌గౌడ్, అఫ్సర్, బాల్‌రెడ్డి, వెంకటేష్, విష్ణు, వెంకట్‌రాములు, లక్ష్మారెడ్డి, నవీన్‌యాదవ్, శశాంక్‌రెడ్డి, సుధాకర్, దేవ, ఆనంద్, రమేష్, గోపాల్, కృష్ణ, సత్యనారాయణ, గురునాథ్, నర్సింగ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సునీతమహేందర్‌రెడ్డి

కాంగ్రెస్ పథకాలపై ప్రజలకు నమ్మకం

మల్కాజిగిరి: వంద రోజుల పనితీరును ప్రజల్లోకి తీసుకెళ్లాలని మల్కాజిగిరి లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి సునీతమహేందర్‌రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఆనంద్‌బాగ్‌లో మల్కాజిగిరి సర్కిల్ ఆరు డివిజన్ల అధ్యక్ష, కార్యదర్శులు, ముఖ్య నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిరూపించారన్నారు. ఆరు గ్యారెంటీ పథకాల్లో ఉచిత బస్సు సౌకర్యం, గ్యాస్ సబ్సిడీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలను అమలు చేసి ప్రజలకు నమ్మకం కలిగించామన్నారు. బీఆర్‌ఎస్, బీజేపీల అసత్య ప్రచారాలతో ప్రజలు మోసపోకుండా పార్టీ నాయకులు విస్తృత ప్రచారం చేయాలన్నారు. అనంతరం ఆనంద్‌బాగ్ ప్రాంతంలో ఆమె ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జీఎన్వీ సతీష్‌కుమార్, గుండా నిరంజన్, వెంకటేష్‌యాదవ్, ఉమేష్ సింగ్, చంద్రశేఖర్, యాదగిరి, కన్నా, వినోద్ యాదవ్, బీకే శ్రీను, పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

కుషాయిగూడ: ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన ఘటన గురువారం కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటక రాష్ట్రం బీదర్‌కు చెందిన సచిన్(25) ఆరేళ్ల క్రితం బతుకుదెరువు కోసం నగరానికి వచ్చాడు. వరుసకు సోదరుడైన ప్రకాశ్ రాజేంద్రతో కలిసి హైటెన్షన్ లేన్ శ్రీనివాసనగర్ కాలనీలో నివాసం ఉంటూ టెంట్‌హౌస్‌లో ఇద్దరు పనిచేస్తున్నారు. బుధవారం టెంట్ వేసేందుకు వెళ్లి పనిపూర్తయిన తర్వాత ఇద్దరూ కలిసి మద్యం తాగారు. ఈ క్రమంలో ఏం జరిగిందో తెలియదు కానీ కోపంతో సచిన్ రాత్రి 11 గంటల సమయంలో ఒంటరిగా రూమ్‌కి వెళ్లిపోయాడు. ప్రకాశ్‌రాజేంద్ర అతడికి పలుమార్లు ఫోన్ చేసినా స్పందన లేకపోవడంతో గురువారం తెల్లవారుజామున రూమ్‌కు వెళ్లాడు. ఎంతకీ డోర్ ఓపెన్ చేయకపోవడంతో రాయితో డోర్ పగులగొట్టి లోనికి వెళ్లి చూడగా సచిన్ ఉరి వేసుకొని వేలాడుతుండటంతో 108కి సమాచారం ఇచ్చాడు. పరీక్షించిన అంబులెన్స్ సిబ్బంది అతడు మృతి చెందినట్లు చెప్పారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతుడి సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ప్రసాద్ తెలిపారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

అల్వాల్: చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందిన ఘటన అల్వాల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తు తెలియని వ్యక్తి(38) అనారోగ్యంతో ఉండటంతో రెండు రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తి గాంధీ ఆస్పత్రిలో చేర్పించి వెళ్లాడు. చికిత్స పొందుతున్న అతడు గురువారం మృతి చెందాడు. మృతుడు అల్వాల్ పరిసర ప్రాంతాల్లో నివసించే వాడని తెలిసింది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు అల్వాల్ పోలీసులను సంప్రదించాలన్నారు.

బీజేపీ నియంతృత్వ పాలనను సమాధి చేద్దాం..



జవహర్‌నగర్: బీజేపీ నియంతృత్వ పాలనను సమాధి చేద్దామని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్‌కుమార్ పిలుపునిచ్చారు. దళిత హక్కుల పోరాట సమితి మేడ్చల్ జిల్లా కౌన్సిల్ సమావేశం గురువారం లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో జవహర్‌నగర్ గిరిప్రసాద్‌నగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్‌కుమార్ మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఈడీ, సీబీఐలతో దాడులు చేస్తున్నారని, బీజేపీ పాలనలో దేశం నిరుద్యోగం, పేదరికంతో కొట్టుమిట్టాడుతుందన్నారు. మత విద్వేశాలను రెచ్చగొడుతున్న బీజేపీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని విమర్శించారు. కార్యక్రమంలో సమితి జిల్లా కార్యదర్శి సహదేవ్, సహాయ కార్యదర్శి మహేష్‌కుమార్, అశోక్‌కుమార్, నర్సింహారావు, కృపాకర్, దయాకర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

95శాతం ఓటింగ్ లక్ష్యం

మేడిపల్లి: ఓటింగ్ శాతం పెంపులో స్లిప్పుల పంపిణీ ప్రక్రియ ప్రధానమైందని కీసర ఆర్డీవో, ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉపేందర్‌రెడ్డి స్పష్టం చేశారు. పార్లమెంట్ ఎన్నికల సన్నాహంలో భాగంగా పీర్జాదిగూడ, బోడుప్పల్, పోచారం మున్సిపాలిటీలు, మేడిపల్లి, ఘట్‌కేసర్ మండలాల బీఎల్‌వోలు, అధికారులతో గురువారం మేడిపల్లిలో సమావేశం నిర్వహించారు. ఆయన ఓటింగ్ శాతం పెంపుపై పలు సూచనలు చేశారు. బీఎల్‌వోలు వారి పోలింగ్ బూత్‌ల లిస్టును అధికారులకు అందజేయాలన్నారు. జిల్లాలో 95శాతం పోలింగ్ జరిగేలా చూడాలన్నారు. పీర్జాదిగూడ, బోడుప్పల్, పోచారం మున్సిపల్ కమిషనర్లు త్రిల్లేశ్వర్‌రావు, రామలింగం, వేమనరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎన్నికల అధికారి ఆర్డీవో ఉపేందర్‌రెడ్డి